ప్రతిపాదనలు రూపొందించాలి

పెద్దపల్లి, అక్టోబర్17: ప్రభుత్వ హాస్పిటళ్లలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో రోగులకు అందుతున్న వైద్యంపై కలెక్టరేట్‌లో గురువారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, సామగ్రి, మౌలిక వసతుల ప్రతిపాదనలు రూపొందించి నివేదిస్తే అవసరమైన నిధులు కేటాయిస్తామని చెప్పారు. 8 పీహెచ్‌సీలు, మూడు ఆరోగ్య ఉపకేంద్రాలు ఎన్‌క్యూఏ సర్టిఫికేషన్ పొందాయని, మిగితా పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లు కూడా ఎన్‌క్యూఏ సర్టిఫికేషన్ పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరైన 18 ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్, పీఆర్ఈఈ గిరీష్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

కళోత్సవాలు ప్రారంభం

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 17: విద్యార్థులు చదువుతో పాటు ఇతర కళలపై ఆసక్తి పెంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జిల్లా స్థాయి కళోత్సవాలు నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ సమాచారం లేకున్నా సందర్శించారు. విద్యార్థులకు విలువైన సందేశాన్ని అందించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో కొంత మందికి, ఎమ్మార్సీ భవనంలో కొంతమందికి, భవిత కేంద్రంలో కొంత మందికి పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. విద్యా శాఖ అధికారులు అనుకున్న స్థాయిలో ప్రచారం చేయకపోవడంతో కేవలం మండల స్థాయి పోటీల మాదిరిగానే మమ అని ముగించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఏఎంవో పిఎం షేక్ తదితరులు పాల్గొన్నారు.

నాకే సమాచారం లేదు : అదనపు కలెక్టర్

జిల్లా స్థాయి కళోత్సవాల పోటీల నిర్వహణ కార్యక్రమం ఉందన్న విషయం నాకు కూడా తెలియదు. విద్యార్థులు మార్కులతో పోటీ పడుతూనే, కళాకారులుగా ఎదిగి భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా మారాలి.

టీఎస్టీపీపీ ఫేస్-2కు ప్రజాభిప్రాయసేకరణ

● నవంబర్ 29న ఖరారు

జ్యోతినగర్, అక్టోబర్ 17: తెలంగాణ వెలుగుల దివ్వె టీఎస్టీపీపీ(తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు) ఫేస్-2 చేపట్టేందుకు బాట పడింది. పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఫేస్-2 కింద చేపట్టనున్న 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రాజెక్టుకు నవంబర్ 29న ప్రజాభిప్రాయ సేకరణకు తేదీ ఖరారైంది. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు విద్యుత్ ప్రాజెక్టు వివరాల నోట్ ఫైల్ నివేదికను ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ సమర్పించడంతో సమావేశం తేదీని కలెక్టర్ ఖరారు చేశారు. ఇందులో భాగంగా ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. ఏపీ రాష్ట్ర పుర్విభజన చట్టంలో తెలంగాణ అవసరాల కోసం కేటాయించి 4 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందంలో ఇప్పటి వరకు మొదటి విడుతగా ఫేస్-1 కింద 800 మెగావాట్ల రెండు యూనిట్లలో 1600 మెగావాట్ల ప్లాంటును ఎన్టీపీసీ యాజమాన్యం ఉత్పత్తిదశలోకి తీసుకువచ్చింది. మిగిలిన 2,400 మెగావాట్లకు తాజాగా, టెండర్ ప్రక్రియను కూడా ప్రారంభించింది. ఇది 800 మెగావాట్ల చొప్పున (800X3) మూడు యూనిట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్న యాజమాన్యం ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రాజెక్టు పూర్తి వివరాలను కలెక్టర్‌కు బుధవారం కాలుష్యనియంత్రణ మండలి అధికారుల ద్వారా సమర్పించింది. ప్రజాభిప్రాయ సేకరణకు ముహూర్తం లభించడంతో ప్రాజెక్టు నిర్మాణానికి తొలి ప్రక్రియ ప్రారంభమైంది. ప్రాజెక్టు నిర్మాణానికి గతంలోనే 606 ఎకరాలు సేకరించింది. పాత యాష్‌పాండ్ ఏరియాలో మట్టి నమూనా పరీక్షలు పూర్తి చేశారు. చిమ్నీ నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని గుర్తించారు. ఇక ఈ ఫేస -2 యూనిట్ల విద్యుదుత్పత్తి కొనుగోలు అంశంపై రాష్ట్ర ప్రభుత్వంతో పవర్ పర్చేస్ అగ్రిమెంట్(పీపీఏ) ఒప్పందం కావాల్సి ఉంది. పూర్తయితే అధికారికంగా ఫేస్-2 నిర్మాణ పనులు ముందుకు సాగనున్నాయి.

ధర్మారంలో ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రం

ధర్మారం,అక్టోబర్17: మండల కేంద్రంలోని కృష్ణవేణి హై స్కూల్‌లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అధ్యయన కేంద్రం నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ వడ్లూరి కిరణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31లోగా అడ్మిషన్లు పొందవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 9110510065, 9014743068లలో సంప్రదించాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 17 : రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ (సబ్ జూనియర్) పోటీలకు పెద్దపల్లి రైజింగ్ సన్ స్కూల్ ఏడో తరగతి విద్యార్థిని బ్లెస్సీ ఎంపికైనట్లు కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ తెలిపారు. గురువారం పాఠశాలలో బ్లెస్సీకి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ నెల 18 నుంచి వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొననున్నట్లు పీఈటీ తిరుపతి, హెచ్ఎం హకీమ్ ఖాన్ తెలిపారు.

TRINITY
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
NAAC Accredited, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
WANTED FACULTY
The Qualified & Experienced candidates can approach the Campus directly (or) send your Resume to officetcek@gmail.com for the following positions.

Position	Department	Qualification
Assistant Proffesors	CSE, CSM, AI&ML, EEE, ECE, Mechanical	M.Tech (60% Above) (or) Ph.D
	English, Maths, Physics, Chemistry & MBA	PG (60% Above)
Non Teaching	Lab Assistants for CSE, EEE, ECE & MECH	B.Tech (60% Above)
	Computer Operators	UG (or) PG with Higher Type
	Office Attenders & Aayas	7TH AND ABOVE

* Qualification & Discipline as per AICTE & JNTUH Norms.
* Attractive Salary will be offered for deserving Candidates.
Sd/-
Secretary & Correspondent
Bandarikunta, Peddapalli & Near Bommakal Flyover, Karimnagar
Contact No's: 73969 03383, 95508 81199 send resume to: officetcek@gmail.com

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

కలెక్టరేట్ నివాళులర్పిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష, అధికారులు

పెద్దపల్లి, అక్టోబర్17: మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సూపరింటెండెంట్లు బండి ప్రకాశ్, సునీత, పద్మావతి, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో...

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి కమిషనర్ ఆకుల వెంకటేశ్, పలువురు కౌన్సిలర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తూముల సుభాష్, బొంకూరి భాగ్యలక్ష్మి సన్నీ, పాగాల సోనీ శ్రీకాంత్, తాడూరి పుష్పకళ శ్రీమాన్, టీపీఎస్ వినయ్, జేఏవో నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 17 : పట్టణంలోని 20వ వార్డులో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ట్యాంక్ సుఖదేవ్, ట్యాంక్ జైదేవ్ ఉన్నారు.

సుల్తానాబాద్, అక్టోబర్ 17 : సుల్తానాబాద్ తహసీల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, సాయిరి మహేందర్, చిలుక సతీశ్, పోచాలు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

ఓదెల, అక్టోబర్ 17: ఓదెలలోని కోదండ రామాలయంలో స్థానిక వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బోగె సదానందం, మీనుగు సంతోష్, రమేశ్, కుమార్, రాజు, నవీన్, ప్రవీణ్, కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్17: స్థానిక తహసీల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వకీల్, డీటీ శంకర్, ఆర్ఐ లు రాజేందర్, అజీమ్, సిబ్బంది పాల్గొన్నారు.

జూలపల్లి, అక్టోబర్ 17 : స్థానిక తహసీల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది వాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఇక్కడ ఆర్ఐ సందీప్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మంథని, అక్టోబర్ 17: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఏవో రవీందర్ ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కమిషనర్ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే. రవి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మ రమేశ్, మున్సిపల్, ఆర్డీవో కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తారం, అక్టోబర్ 17: వాల్మీకి జయంతి పురస్కరించుకొని మండలంలోని ఓడేడులో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్, సిరికొండ వేణుగోపాల్ రావు, నరెడ్ల రమేశ్, ముస్కె సదానందం, దాసరి చంద్రమౌళి, బోయ కులస్తులు పాల్గొన్నారు.

గోదావరిఖని, అక్టోబర్ 17: సింగరేణి ఆధ్వర్యంలో ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో గురువారం ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి జరిగింది. ఆర్జీ-1 ఇన్‌చార్జి ఎస్ఓటు జీఎం ఆంనేయప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ఎజీఎం ఐఇడి ఆంజనేయులు, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, సీనియర్ పీవోలు శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, ఏఐటీయూసీ జీఎం ఆఫీస్ ఇన్‌చార్జి రాజు, ఉద్యోగులు ఉన్నారు.

కోల్‌సిటీ, అక్టోబర్ 17: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్‌కుమార్, అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ అక్టోబర్ 17 ః ఆర్జీ-2 యాజమాన్యం ఆధ్వర్యంలో జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నితిన్ కుమార్, ఎస్‌టుఓజీఎం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి, అక్టోబర్ 17: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఆధ్వర్యంలో ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమావేశంలో కార్మిక నాయకులు సంతోష, కోట రవీందర్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, ఎస్ఓటు జీఎం రఘుపతి, ఇతర అధికారులు శ్రీనివాసులు, రాజేంద్ర కుమార్, చంద్రశేఖర్, సుదర్శనం, రాజారెడ్డి, ఐలయ్య, శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కల్వచర్లలో విద్యుత్ లైన్ల పునరుద్ధరణ

రామగిరి అక్టోబర్ 17 : మాటి మాటికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, కల్వచర్ల గ్రామస్తులు బుధవారం గ్రామంలోని సబ్‌స్టేషన్ ముట్టడించి ఆందోళన చేసిన విషయం తెలిసిందే. స్పందించిన జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ బొంకూరి సుదర్శనం, డీఈ టెక్నికల్ బీ రవి గురువారం కల్వచర్లలో పర్యటించి విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. రెండు రోజుల్లోనే గ్రామంలో మొత్తం విద్యుత్ లైన్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టి అంతరాయం లేకుండా చేస్తామన్నారు. వారి వెంట సబ్ ఇంజినీర్ సతీశ్, లైన్‌మెన్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మంథనిలో వర్షం

మంథని, అక్టోబర్ 17: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో మంథనిలో గురువారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ వేడిమి, ఉక్క పోతగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా ఆకాశంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఎండ వేడిమి, ఉక్క పోతతో సతమతమవుతున్న ప్రజలు వర్షంతో ఉపశమనం పొందినప్పటికీ అన్నదాతలు మాత్రం ఆందోళన చెందుతున్నారు.

కార్మిక కుటుంబాలకు తాగునీరందించండి

రామగిరి, అక్టోబర్ 17 : ఆర్జీ -3 డివిజన్‌లోని సెంటినరీకాలనీలో కార్మిక కుటంబాలకు తాగునీరందించాలనీ టీబీజీకేఎస్ ఆర్జీ -3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య కోరాఉ. సెంటినరీకాలనీలోని యూనియన్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. కార్మిక కుటుంబాలకు నీటిని సరాఫరా చేయడంలో అధికారులు నిర్లక్షం వహిస్తున్నట్లు ఆరోపించారు. ఈ సమస్యపై ఆర్జీ-3జీఎం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో మహిళలతో కలిసి జీఎం ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు.

కార్యవర్గం

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 17 : తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కిషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు రాధాకృష్ణ గురువారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కోదాని రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొగిలి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా రవీందర్, శ్రీనివాస్ పేర్కొన్నారు.

26 నుంచి సామాజిక తనిఖీ

ధర్మారం,అక్టోబర్17: ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులపై మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 26 నుంచి సామాజిక తనిఖీ చేపట్టాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 14 వ విడత సామాజిక తనిఖీలపై ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎస్సార్పీ, డీఆర్పీలకు దిశానిర్దేశం చేశారు.డీఆర్డీవోఏపీడీ సత్యనారాయణ,డీవీవో కొమురయ్య,ఎంపీవో రమేశ్, పీఆర్ఏఈ రాజశేఖర్,ఈజీఎస్ ఏపీవో ఎన్.రవి, ఎస్ఆర్పీ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

సుల్తానాబాద్, అక్టోబర్ 17 : సుల్తానాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై శ్రావణ్‌కుమార్ గురువారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
FCI శాఖ- 20321,మున్సిపల్ కాంప్లెక్స్, గోదావరిఖని, పెద్దపల్లి-505 209.

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, FCI శాఖ-20321, గోదావరిఖని, పెద్దపల్లి (జిల్లా)** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు 30-07-2024 **తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 30-07-2024 నాటికి **రూ. 6,87,31,477.00 (ఆరు కోట్ల ఎనభై ఏడు లక్షల ముప్పై, ఒక్క వేల నాలుగు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత: మెసర్స్ చరిత్ నెహాన్, డి.నెం. 14/ఎఎ/1, 12/ఎఎ/4, కోయచల్క గ్రామం, రఘునాథపాలెం మండలం, ఖమ్మం-507 002, మేనేజింగ్ పార్టనర్స్: 1) శ్రీమతి సూర్యదేవర రాజేశ్వరి, భర్త: రామకృష్ణ, ఇంటి నెం. 8-2-270/1, బాలాజీ నగర్, ఖానాపురం హవేలి, ఖమ్మం. **2) శ్రీమతి దూదిపాళ్ల ఉష, భర్త: వీరకృష్ణ,** డి.నెం. 1-36, కోటపాడు, చిమ్మపూడి, రఘునాథపాలెం, ఖమ్మం-507 002.
హామీదారులు: 1) శ్రీ రామకృష్ణ కొమ్మూరి, తండ్రి: కె.శేషగిరి రావు, ఇంటి నెం. 8-2-270/1, బాలాజీ నగర్, ఖానాపురం హవేలి, ఖమ్మం.
2) దూదిపాళ్ల వీరకృష్ణ, తండ్రి: డి.బాబు, డి.నెం. 1-36, కోటపాడు, చిమ్మపూడి, రఘునాథపాలెం, ఖమ్మం-507 002.
ఆస్తి చిరునామా: యోగానంద కళ్యాణమండపం, ఇ.నెం. 4-8/3, సర్వే నెం. 465/ఎ3, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక, ఖమ్మం-హైదరాబాద్ మెయిన్ రోడ్ సమీపాన, కూసుమంచి G.P. పరిధి మరియు మండలం ఖమ్మం.
అకౌంట్ నెం. 41904639172 (క్యాష్ క్రెడిట్), అకౌంట్ నెం. 41159865027 (టెర్మ్ లోన్).
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 16-10-2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 16-10-2024 నాటికి **రూ. 7,04,18,115.00 (ఏడు కోట్ల నాలుగు లక్షల పద్దెనిమిది వేల ఒక వంద పదిహేను రూపాయలు మాత్రమే)** + ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని దానిపై వడ్డీ & వ్యయాలను కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, FCI శాఖ-20321, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత/హామీదారును కోరడమైనది.

స్థిరాస్తి వివరణ
శ్రీమతి సూర్యదేవర రాజేశ్వరి, భర్త: రామకృష్ణ పేరున కలిగి ఉండి, కూసుమంచి, ఖమ్మం, తెలంగాణ-507 170 వద్దగల, యోగానంద కళ్యాణమండపం పేరున బిల్డింగ్‌లో మొత్తం విస్తీర్ణం 2083 చ.గజాలు, సర్వే నెం. 465/ఎ3, ఇ.నెం. 4-8/3 కలిగిన భూమి మరియు భవనం యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: వీరెల్లి కుమారి ఆస్తి, దక్షిణం: లాల్ సాహెబ్ సిమెంట్ బ్రిక్స్ కంపెనీ ఆస్తి, తూర్పు: 21'-00'' వెడల్పు రోడ్ (ప్రతిపాదిత 30'-00'' రోడ్), పడమర: కూరపాటి వేణు మరియు చౌదవరపు కృష్ణారావు ఆస్తి.

తేది: 16-10-2024
ప్రదేశం: గోదావరిఖని
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భూ సేకరణ పూర్తి చేయాలి

పెద్దపల్లి, అక్టోబర్17: జిల్లాలో వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల నిర్మాణానికి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. పెండింగ్ భూసేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సమీక్షించారు. పెద్దపల్లి ఆర్డీ వో బీ గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఎన్నీల ముచ్చట్లు

సాహిత్య సృజనతో సమాజంలో శాంతి పరిమళి స్తుందని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన క్యాంపు కార్యాలయ ఆవరణలో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యం లో ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సీవీ కుమార్, ప్రధాన కార్యదర్శి డీ శంకరయ్య, సీనియర్ కథా రచయితలు డీ స్వామి ,బుర్ర తిరుపతి నాగభూ షణం, లక్ష్మీనారాయణ, దేవేందర్ పాల్గొన్నారు.

పరామర్శ

మంథని, అక్టోబర్17: పట్టణంలోని గొల్లగూడెంలో పర్షవేన మల్లయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల నిరసన

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 17 : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంట నే విడుదల చేసి ఆర్థిక భారం తగ్గించాలని జిల్లాలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరాయి. రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం అధ్యాపకులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. యాజమాన్యాలకు కళాశాలల నిర్వహణ భారంగా మారిందని, వెంటనే నిధులు విధుల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలు కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

సుల్తానాబాద్, అక్టోబర్ 17 : డిగ్రీ, పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించాయి. శ్రీవాణీ కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, బండారి కమలాకర్, కిరణ్, బాలసాని శ్రీనివాస్, ముత్యం నరేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

సుల్తానాబాద్, అక్టోబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు . సుల్తానాబాద్‌లో ఏబీవీపీ నగరశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ప్రవీణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి పది నెలలవుతున్నా విద్యా రంగ సమస్యలు పరిష్కరించడం లేదని మండిపడ్డారు. బిల్లులు చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు వినయ్, ప్రకాశ్, రాము, కార్తీక్, సాథ్విక్, విష్ణు, శ్రీనాద్, రంజిత్, సిద్ధార్థ, శివకుమార్, మహేశ్ పాల్గొన్నారు.

ధర్మారం,అక్టోబర్17 :కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏబీవీపీ ధర్మారం నగర కార్యదర్శి ఆకుల వంశీ డిమాండ్ చేశారు. ధర్మారంలో గురువారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్17: స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామగల్ల సురేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు న